మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# జిల్లాను ఆగం చేస్తే ఊరుకునేది లేదు

- అమలైన జీఓలను రద్దు చేయడమే కాంగ్రెస్ అభివృద్ధా?
- జిల్లాలో ఉన్న కార్యాలయులు, కళాశాలను తరలిస్తుంటే ఏం చేస్తున్నారంటూ ప్రశ్న
- భూ కబ్జాలు, కమీషన్లు, కహానీలు ఇసుక మాఫియాలో కాంగ్రెస్ నేతలు
- నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి

**నారాయణపేట, జూన్ 15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఎమ్యెల్యే క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్య క్షులు యస్. రాజేందర్‌రెడ్డి ఆదివారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీరు "ఆడలేక మద్దెల ఓడు" అన్నట్లుగా తాను సరిగా పాట పాడలేక, మద్దెలను బాగా వాయించలేదని నిందించాడు ఓఘనుడు తన అసమర్ధ తను ఇతరులను నిందించే వాణ్ణి ఉద్దేశించి ఈ సామెతను వాడుతుంటారు. సరిగ్గా అలాగే ఉంది నారాయణపేట ఎమ్మెల్యే పరిస్థితి అంటూ ఘాటుగా విమర్శించారు. ఈ 18 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రత్యక్షంగా చూస్తున్న మీకు (విలేకరులకు) కూడా అర్థమయ్యే ఉంటుంది. భూ కబ్జాలు, కమీషన్లు, కహానీలు ఇసుక మాఫియా,తప్ప ఈ 18 నెలల కాంగ్రెస్ పాలనలో నారా యణపేట నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్కటి కొత్తగా అభివృద్ధి పని జరిగిన పాపాన పోలేద న్నారు. సరి కదా తాను మంజూరి చేయించుకుని వచ్చిన వాటిని కూడా ఇక్కడ నుంచి పోకుండా కాపాడుకోలేక పోవడం చాలా బాధాకరం. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి వస్తుందని నారాయణపేట ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరు. అనుమతులు తీసుకుని వచ్చిందే తాను అని ఇటీవల చెప్పుకున్న ఎమ్మెల్యే, తీరా నారాయణపేట నుంచి ఆసుపత్రి తరలించిన తర్వాత ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకత దృష్ట్యా గత ఎమ్మెల్యేనే జిల్లా ఆసుపత్రి దూరంగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే చెప్పడం చూస్తుంటే "మంత్రం పని చేస్తే తనది పని చేయకుంటే నాది కాదు నీది" అన్నట్లుగా ఉంది అన్నారు."ఎస్" గౌరవంగా చెప్పుకుంటున్న జిల్లా ఆసుపత్రి తీసుకు వచ్చిందే నేనే, మెడికల్ కళాశాల తీసుకువచ్చిందే నేనే.నారాయణపేట పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా మెడికల్ కళా శాల,నర్సింగ్ కలశాల మరియు జిల్లా ఆసుపత్రి ఏర్పాటుకు పెద్ద మొత్తంలో అనువైన స్థలాలు లేకపోవడంతోఅప్పంపల్లి వద్ద అనుకూలంగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేయడం జరిగింది. నారా యణపేట జిల్లా ఆసుపత్రికి 56 కోట్లు మంజూరు చేయిస్తూ తమ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తేదీ: 2023 జూలై 05 నాడు జీవో నెంబర్ 81 ద్వారా ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది.అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతులమీదుగా జిల్లాఆసుపత్రికి శంకుస్థాపన చేయించి నిర్మాణ పనులను వేగవంతం చేయించడం జరిగింది. అంతేకాకుండా నారాయణపేట మెడికల్ కళాశాల నిర్మాణానికి 180 కోట్లు మంజూరు చేయిస్తూ తేదీ 2023 సెప్టెంబర్ 16నాడు జీవో నెంబర్ 162 ద్వారా ఉత్తర్వులు జారీ చేయిం చడం జరిగింది. ప్రస్తు తం ఉన్న ఏరియా ఆసుపత్రి స్థానంలో ప్రసవ మరియు చిన్న పిల్లల ఆసుపత్రి కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు లేఖ కూడా అందించడం జరిగింది. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరైన ప్రసవ మరియు చిన్న పిల్లల ఆసుపత్రిని పట్టణంలో అందరికీ సౌకర్యంగా ఉండే ఏరియా ఆసు పత్రి స్థానంలో కాకుం డా జిల్లా ఆసుపత్రి సమీపంలో నిర్మించడం వల్ల గర్భిణీ మహిళలు, బాలిం తలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఇప్పటికైనా అక్కడ నిర్మి స్తున్న భవనం ఇతర వాటికి కేటాయించి, నారాయణ పేట లోని ఏరియా ఆసుపత్రి లో ప్రసవ మరియు చిన్న పిల్లల ఆసుపత్రి భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతో ఉందని నారాయణపేట ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాను. నారాయణపేట జిల్లాకు మెడికల్, జిల్లా ఆసుపత్రి మంజూరిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే నారాయణపేట పట్టణంలోని 54వేల 943వందల జనాభాకు అనుగుణంగా అప్పట్లోనే ఉన్న రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లుగా అప్ గ్రేడ్ సెంటర్లుగా మార్చి పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించాలని 18 జూలై 2019 లోనే తెలంగాణ ప్రభుత్వ హెల్త్ కమీషనర్‌కు స్వయంగా నేను లేఖ రాయడం జరిగింది. అంతే కాకుండా ఉన్న ఫలంగా నారాయణపేటలో కనీసం ఓపీ సేవలు కూడా లేకుండా మొత్తం ఆసుపత్రిని తరలించడం చాలా దారుణం. శిథిలావస్థకు చేరిన ఏరియా ఆసుపత్రిని పక్కన పెట్టి, తాత్కాలిక భవనంలో ఓపి సేవలు కొనసాగిస్తే పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. నేను చెప్పే ఈ వాస్తవ విషయాలను నారాయణపేట ప్రజలు పత్రికా, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికల ద్వారా తెలుసుకుంటారని భావిస్తున్నాను అన్నారు. ఆస్పత్రి విషయం ఒక ఎత్తు అయితే గత 18 నెలల కాలంలో ఒక్క రూపాయి కూడా కొత్తగా తీసుకవచ్చి అభివృద్ధి చేసిన దాఖలు లేదు సరే కదా తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నియోజకవర్గాన్ని తీసుకువచ్చిన అభివృద్ధి పనులు ఇతర నియోజకవర్గాలకు తరలి వెళ్తుంటే కనీసం ఆపకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే మంత్రులు, అధికారులు ఉండేందుకు కొత్త జిల్లాలో ప్రత్యేకంగా అతిథి గృహం (గెస్ట్ హౌస్) లేకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.4 కోట్లతో ఆధునాతన అతిథి గృహం (గెస్ట్ హౌస్) నిర్మించేందుకు గాను సింగారం క్రాస్ రోడ్ లో స్థలం ఎంపిక చేసి జీవో నెంబర్ 285, 2023 జూన్ 20 తేదిన ఉత్తర్వుల ద్వారా నిధులు కూడా మంజూరు చేయించి, టెండర్ కూడా వేయించడం జరిగింది. ఇట్టి అతిథి గృహంను (గెస్ట్ హౌస్) రద్దు చేసి కొడంగల్ నియోజకవర్గానికి తరలించుకొని వెళ్తే ఎమ్మెల్యే నుంచి నో అబ్జెక్షన్. కోయిలకొండ మండలం రామకొండ దేవాలయ అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్న హాయంలో జీవో నెంబర్ 331, తేదీ 25.10.2022 ఉత్తర్వుల ద్వారా తీసుకువచ్చిన 10 కోట్ల నిధులు వెనక్కి వెళ్తే అడ్డుకున్న దాఖాలు లేదు. ఈ విషయం కొయిల్ కొండ ప్రజలకు గమనిస్తున్నారని అనుకొంటున్నాను. నారాయణపేట జిల్లా కేంద్రములో సంత్ సేవలాల్ మహారాజ్ భవన్ నిర్మాణానికి కోట్ల రూపాయల విలువ చేసే స్తలం కేటాయించడమే కాకుండా జీవో నెంబర్ 332, తేదీ 25.10.2022 నాడు ఉత్తర్వుల ద్వారా తీసుకోవచ్చిన కోటి రూపాయల నిధులు కూడా వెనక్కి వెళ్తే ఈ రోజు వరకు ఎమ్యెల్యే పట్టించుకొన్న పరిస్తితి లేదు ఈ విషయాన్ని కూడా నా బంజారా సోదర సోదరిమణులు గుర్తిస్తున్నారని భావిస్తున్నాను.18 నెలలు అవుతున్న జిల్లా ఎస్పీ ఆఫీసు పనులను, స్టేడియం నిర్మాణ పనులను ఇప్పటివరకు మొద లు పెట్టకపోవడం ప్రజాపాలనకు నిదర్శనం అనుకోవాలా అని ప్రశ్నించారు 40 లక్షల రూపా యల రాయల్టీ డబ్బులను తూముల మరమ్మత్తు పేరిట సాక్షాత్తు ఎమ్మెల్యే పి. ఏ పేరిట డ్రా చేసుకున్నారని పత్రికలో వస్తే ఈ రోజు వరకు జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించకపోవడం ప్రజా పాలన కు నిదర్శనం అనుకోవాలా అని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ భూముల పంచా యతీలు ఉన్నా, ఎక్కడ భూములు కబ్జా చేసినా ప్రధానంగా కాంగ్రెస్ నాయకుల పేర్లు వినిపిస్తు న్నాయి. ఇది కూడా ప్రజా పాలనలో భాగం అనుకోవాలా నియోజకవర్గంలో -మిగతా4లో..

# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల ఉద్యమ చరిత్రలో ఎన్నో విజయాలు
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



విగ్రహావిష్కరణలో పాల్గొన్న మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే విజయుడు


**మానవపాడు, జూన్15 ప్రభాతవార్త:** సమానత్వ హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులు మహాత్మ జ్యోతి పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కలుగొట్ల గ్రామంలో అంబ ేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు స్థానిక ఎమ్మెల్యే విజయుడు ఐజి సుమతితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విగ్రహావిష్కరణన ప్రారంభించారు.ముందుగా ఆయ నకు ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఇద్దరి జీవితాలు కూడా సమాన హక్కుల కోసం సమా న విద్య కోసం కృషి చేశారని కొనియాడారు. బాలికల కోసం మొదటి పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప మహనీయుడు పూలే అని ఎమ్మార్పీఎస్ 30ఏల సుదీర్ఘ ఉద్యమంలో ఎన్నో విజయాలు సాధించిందని రిజర్వేషన్ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా ఎమ్మార్పీ ఎస్ పోరాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ కృషితోనే ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య పింఛన్ల పెంపు వంటి పథకాలకు శ్రీకారం చుట్టింది ఎమ్మార్పీఎస్ అన్నారు. ఎమ్మార్పీ ఎస్ మాదిగ హక్కుల కోసమే కాదని అన్నీ కులాల సమానహక్కుల కోసం పోరాటం చేసిందని అన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో -మిగతా4లో..



డప్పులతో స్వాగతం పలుకుతున్న దళిత సంఘాలు


# పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులు

- కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుంది
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి



సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి

**వనపర్తి, జూన్ 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ కమిటీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్యముదిరాజ్‌ను ప్రకటించడం జరిగింది. ఆదివారం యాదయ్య సన్మాన కార్యక్రమంలో భాగంగా మొదటగా పీర్లగుట్ట లో చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి మార్గ మధ్యలో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ విగ్రహానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాచ లక్ష్మ య్య ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. నందిమల్ల యాదయ్య సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఏఐసిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ. నందిమల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ సిద్ధాంతాల ను బలపరుస్తూ, అధికార పార్టీ మోసాలను, అవినీతిని ఎండ కడుతూ పార్టీ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించిన విజయవంతం చేశారని అన్నారు. ఒక వ్యక్తి నిరంతరం పార్టీ కోసం కష్టప డితే పదవులు అవంతట అవే వస్తాయని దానికి ఉదాహరణ నందిమల్ల యాదయ్య అని అన్నారు.పార్టీ తనకేమిచ్చింది అని కాకుండా పార్టీకి నేను ఏమీ ఇవ్వగలను అని తపనతో పార్టీ కోసం కష్టపడితే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులు వస్తాయని ఆదిత్య కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ. 1999 నుంచి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యానని ఆరోజు నుంచి నేటి వరకు చిన్నారెడ్డి సార్, నాయక త్వంలోనే పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేయడం వల్ల చిన్నారెడ్డి సహకారంతో ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యానని సంతోషాన్ని వ్యక్తపరిచారు. సామాజిక న్యాయం ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అవుతుందని అందుకు ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం కుల గణన, బీసీ రిజర్వేషన్ ను రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వపథకాలను ప్రజలకు చేర్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా ప్రభుత్వ న్యాయవాది అడ్వకేట్ కిరణ్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాముడు,వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు రాములు యాదవ్, గణపురం మండల అధ్యక్షుడు విజయ్ కుమార్,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, సీనియర్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



యాదయ్య సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# నేడు "రైతు నేస్తం" కార్యక్రమం

- ప్రొ॥ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి
- రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు
- రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల్లో రైతు నేస్తం లైవ్ టెలీకాస్ట్
- జిల్లాలో 48 రైతు వేదికల్లో లైవ్ టెలీ కాస్ట్‌కు ఏర్పాట్లు
- రైతు నేస్తం కార్యక్రమం నిర్వహణపై వెబెక్స్ ద్వారా కలెక్టర్ అధికారులతో సమీక్ష
- రైతు నేస్తం కార్యక్రమంకు రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలి
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 15 ప్రభాతవార్త :** నేడు (జూన్ 16) న నిర్వహించనున్న"రైతు నేస్తం" కార్యక్రమానికి రైతు వేదికలలో అన్ని ఏర్పాట్లు చేయాలని,రైతు వేదికలను అందంగా ముస్తాబు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశిం చారు. రైతు నేస్తం కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం వ్యవసాయ అధికారులు,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు,అనుబంధ శాఖలు, సంబంధిత అధికా రులతో వెబెక్స్ నిర్వహించి సమీక్షించారు.ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవ సాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్ర మాలపై రైతులకు తెలియజేసేందుకు గాను నేడు (జూన్ 16 )న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారం భించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం కూడా ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న"రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 86 రైతు వేదికలు ఉండగా, ప్రస్తుతం 16 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని, నేడు జూన్ 16న మరో 32 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు,



జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాయంత్రం 3 గం.ల నుండి 4 గం.ల వరకు టెక్నికల్ సెషన్ ఉంటుందని, సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొం టారని తెలిపారు.ప్రతిరైతు వేదికను పండగ వాతావరణంలో మామి డి తోరణాలు, కొబ్బరి ఆకులు,పూలతో అలంకరించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదికలో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలోతప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరు కావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఒక్కొక్క రైతు వేదికకు తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓలను ఇన్చార్జి అధికారిగా నియమించినట్లు, వ్యవసాయ అధికారి పర్యవేక్షణ అధికా రిగా వ్యవహరిస్తారని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు వారి వారి మండలం లలో హాజరు కానున్నట్లు తెలిపారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఎంపిఓమండల వ్యవసాయ అధికారులు,మండల ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు,వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు. "రైతు నేస్తం" కార్యక్రమానికి ఎంపి.,ఎంఎల్ఏలనుప్రజా ప్రతినిధులు ఆహ్వానించినట్లు, నియోజక వర్గంలో రైతు వేదికలో ఎమ్మెల్యేలు కూడా హాజరు అవుతారని తెలి పారు. రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ వెబెక్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, డిఆర్‌డిఓ నర్సింహులు,ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, అర్‌డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి**

**వెల్దండ, జూన్ 15 ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ గ్రామాలలో గెలుపే లక్ష్యంగా కలిసి కట్టుగా పనిచేసి గెలుపొందాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఆది వారం ఆయన నివాసంలో సుధీర్ఘంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల పాత్ర పోషితున్న నాయకులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంతాలలో ప్రజల్లోకి తీసుకెళ్ళి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికికృషి దిశగా ప్రతి ఒక్కరూ పనిచేసి సత్ఫలి తాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాం




మండల కాంగ్రెస్ నాయకులతో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి

తాలకు అనుగుణంగా పనిచేసే నిఖార్సైన ఏ కార్యకర్తను వదులు కోకుండా ప్రభుత్వంలో, పార్టీలలో సముచిత స్థానం దక్కుతుందని ఆయన దిశానిర్దేశం చేశారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుండి -మిగతా4లో..

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో ఆలస్యం ఎందుకు..?

- ఇప్పటికే అధికారులు విచారణ జరిపి అర్హుల గుర్తింపు
- ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూపులు



**ఇటిక్యాల, జూన్ 15 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పూరి గుడిసెలు, మట్టి మిద్దెలు, కిరాయి ఇల్లు, గుడిసెలలో నివాసం ఉంటున్న నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం గత నెలలోనే ఇందిరమ్మ కమిటీలు సూచించిన జాబితానుఅధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి పంపించిన జూన్ 15వ తేదీ వచ్చిన నేటికీ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోవడంతో నిరాశలో మునిగిపోయారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి3500 ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేసి అధికార పార్టీ ఎమ్మె ల్యేలు. పార్టీ ఇంఛార్జీలకు పంపించగా అక్కడి నుండి జిల్లా కలెక్టర్ ద్వారా సంబంధిత మండలాల ఎంపీడీ వోలకు విచారణ చేపట్టి అర్హులను గుర్తించేందుకు గాను పంపించగా ఆ జాబితాను ఎంపీడీవో ప్రత్యేక అధికారులు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కలసి ఇందిరమ్మ కమిటీ వారు ఎంపిక చేసిన జాబితా ప్రకారం సర్వే చేపట్టగా ఆ సమ యంలో లబ్ధిదారులు బేష్ మట్టం వేసు కొని అలాగే లెంటల్ లెవెల్ ఉన్న ఇళ్లను కూడా జాబితాలో చేర్చగా అలాంటిలబ్ధిదారుల వివరాలను అధికారులు రిజెక్ట్ చేశారు. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బిల్లు తీసు కోవాలంటే గ్రామాలలో కాళీ స్థలాలలో బేష్ మట్టం నిర్మించుకునేందుకు ముగ్గు పోసిన ఫోటోను పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తేనే అలాంటి లబ్ధిదారులకు ఇందిరమ్మఇండ్ల బిల్లులు మంజూరు అవుతాయి. కానీ వచ్చే నెల జులై చివరలో స్థానిక సంస్థ లఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుం డడంతో ఈ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్ల జాబితా ను ప్రకటిస్తుందో లేదో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

**వ్యవసాయ సీజన్ పనుల ప్రారంభం:** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు కావస్తున్న ఇప్పటికీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం రూ. 5 లక్షలతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయలేదు. ఇప్పటికే వేసవికాలం ముగిసి వర్షాకాలం సీజన్ ప్రారంభమై వ్యవసాయ పనులలో రైతులు ఉంటుండగా సర్వే ప్రకారం విచారణ చేసి అర్హులను గుర్తించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో ఆసక్తి చూపే అవకాశాలు కూడా తక్కువేనని అలాగే లబ్ధిదారులు వ్యవసాయ పంటల పెట్టుబడులకు ఆసక్తి చూపడం మరోవైపు మేస్త్రీల కొరత కూడా ఉండే అవకాశాలు లేకపోలేదు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకులు

**అమరచింత, జూన్ 15, ప్రభాతవార్త;** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎంఎల్ మాస్ లైన్ అమరచింత పట్టణ కార్యదర్శి, మాస్లా మణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు గడిచిన ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ పెంపు, మహిళలకు 2500, అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఆయన అన్నారు. అలాగే అమరచింత మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని కొత్తగా మంత్రివర్గంలో చోటు దక్కిన సందర్భంగా ఇప్పటికైనా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అమరచింత మండలానికి జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్, బీడీ, వికలాంగుల కు పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. అలాగే ఇల్లు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్లాట్లు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు,రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, మండల కార్యదర్శి, కె. రాజన్న, సామేలు, ఆనంద్, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## టియుసిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి




అమరచింతలో టియుసిఐ రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

**అమరచింత, జూన్ 15, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్ర టియుసిఐ ప్రథమ మహాసభలు ఈనెల 21, 22 రెండు రోజులపాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఈ మహా సభలకు ఉమ్మడి జిల్లాలో ఉన్న కార్మికులు భారీగా హాజరై విజయవంతం చేయాలని టియుసిఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు సి.రాజు కోరారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనం ఆవరణలో టియుసిఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేత నాలు అమలు చేయాలని టియుసిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా టియుసిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి, కె.రాజన్న, మసలమని, సామేలు, ఆనంద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## పేదల కళ ఇందిరమ్మ ఇల్లు



భూమి పూజ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూన్ 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ 20, 21 వార్డులల్లో ఆదివారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతిపేద వాడికి సొంత ఇల్లు ఉండాలని, ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్‌రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇప్పుడు ఇందిరానగర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారులు దగ్గరుండి ఇండ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నారు. మిగతా 2వ, 3వ విడతలో రాజకీయాలు పార్టీలు అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరా నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డాన్ టు డెస్క్ కార్యక్రమం విజయవంతం




అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూన్15 ప్రభాతవార్త:** వాసవిక్లబ్, వనితక్లబ్‌లో ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబడిన డాన్ టు డెస్క్ కార్యక్రమం విజయవంతమైందని క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సరాబు అనంతం, అధికారిగా విచ్చేసిన కొట్ర శ్రీనివాస్‌ల సమక్షంలో ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించారు.1000 లీటర్ల వాటర్ ట్యాంకులు ఆలయంలో, స్కూల్‌కు బహుకరించారు. మానసిక వికలాంగులను గుర్తించే కిట్స్ 2 అంగన్ వాడీలకు అందించారు. అనంతరం క్లబ్‌కు విచ్చేసిన అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత అధ్యక్షులు బాదం రాఘవేందర్, ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీల కోటేశ్వర్, స్రవంతి, వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, జాయిట్ ట్రెజరర్ జూలూరి సత్యం, జాయింట్ సెక్రటరీ గుగ్గిళ్ల శంకర్, జోన్ ఛైర్మెన్ శ్రీనివాసులు, వనిత క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్స్ శ్రీలక్ష్మి, ఆర్యవైశ్యలు మహిళలు పాల్గొన్నారు.

## పాము కాటుతో ఎద్దు మృతి



ఎద్దు మృతి చెందిన దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 15 ప్రభాతవార్త:** పాము కాటుతో ఎద్దు మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఉట్కూర్ మండలం మండల అమీన్ పూర్ గ్రామనికి చెందిన బాడలు లక్ష్మికి చెందిన ఎద్దు శనివారం సాయంత్రం పాముకాటుకు బలైందన్నారు. బాధిత వివరాల ప్రకా రం సాయంత్రం పూట వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి వెళ్లి చూడగా ఎద్దు మృతి చెంది ఉందని గాటి దగ్గర ఎద్దుకు పాము కాటు వేయడంతో మృతి చెందిం దని ఆవేదన వ్యక్తం చేసింది. భర్తను కోల్పోయిన తర్వాత వ్యవసాయ పనుల కోసం గత కొన్ని రోజుల క్రితం లక్ష యాభై వేలు చెల్లించి రెండు ఎద్దులు కొనడం జరిగిందని అందులో ఒకటి పాము కాటుకు గురై చనిపోవడం వ్యవసాయ పనులకు కుంటుపడిందని బాధని వ్యక్తం చేశారు. ఎద్దు విలువ దాదాపు 70 వేలు వరకు ఉంటుందన్నారు. ఎద్దు చనిపోయిన బాధను చూసి గ్రామస్థులు రైతుకు సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరుపున సహకరించి రైతును ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## సాయిచంద్ ఆశయసాధనకై కార్యకర్తలు ముందుకు సాగాలి

### తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ రజిని సాయి చంద్

**అమరచింత జూన్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో సాయి చందు ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యపరచి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించారని సాయిచంద్ ఆశయ సాధనకై కార్యకర్తలు ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ రజిని సాయి చంద్ అన్నారు. ఈనెల 29న సాయిచంద్ వర్ధంతి సందర్భంగా అమరచింత మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర తెలంగాణ ఉద్యమ నేత సాయిచంద్ విగ్రహావిష్కరణ ఏర్పాటుకై ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 29న సాయిచంద్ విగ్రహావిష్కరణ అమర్చింత పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామని ఈ విగ్రహావిష్కరణకు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు, తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నారని అలాగే అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో బహిరంగ ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు. అలాగే అమరచిత మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మంగమ్మ స్వగృహంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్ కుమారుడు సంపత్ కుమార్ జేఈఈ అడ్వాన్స్ ఎస్సీ కేటగిరిలో 412వ ర్యాంకు సాధించిన



సాయిచంద్ విగ్రహావిష్కరణకై అమరచింతలో స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ రజిని సాయిచంద్ సంపత్ కుమార్‌ను శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమరచింత టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణంగౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిఎస్ రాజకుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షాన్వాజ్ ఖాన్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజ్, రమేష్, డిజె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- ◆కార్మికులకు కనీస వేతనాలు రూ. 26,000 ఇవ్వాలి
- ◆హెచ్‌సియు ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.హన్మేష్

**నారాయణ పేట, జూన్ 15 ప్రభాతవార్త:** ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో జిల్లా మొదటి మహాసభల సందర్భంగా కొత్త బస్టాండ్ నుండి సరాఫ్ బజార్ మీదుగా ఎస్ఆర్ గార్డెన్ వరకు బారి ఎత్తున కార్మిక ప్రదర్శన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో హెచ్‌సియు ప్రొఫెసర్ లక్ష్మినారాయణ టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం. హన్మేష్ కు ముఖ్య వక్తలుగా వారు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి కార్మికులు తీవ్రంగా శ్రమ చేసే వారు. పాలకుల రూపంలో ఉండే పెట్టుబడి దారులు మన కష్టాన్ని దోచుకునే వాళ్ళు మన సమస్యలను విన్నవిస్తే పరిష్కారం చేయడం పక్కన పెడితే మనల్ని గౌరవించే విధంగా ఉండటం లేదు. అందుకని కార్మికులందరూ కూడా తప్పకుండా కలిసి పనిచేసే విధంగా ఐక్యంగా పోరాడాలి. మన కష్టం మనకు రావడం లేదు అంటే ఎక్కడికి పోతుందో మనం అర్థం చేసుకోవాలి. దేశంలో వేల కోట్ల సంపద మొత్తం అతి కొద్దు మంది దగ్గరే పోగుపడింది. వారే మన శ్రమను చూచుకునే చేసే దోపిడీ దారులు. వారికి కొమ్ము కాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం. ఒక మీటింగ్‌లో మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నేను బీజేపీ లో పాఠశాల, టిడిపిలో కళాశాల కాంగ్రెస్ లో ఉద్యోగం చేస్తున్న అన్నాడు. అందుకే కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు కూడా ప్రజా కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలే. అందుకే కార్మిక సంఘాల ఐక్యతను నిర్వీర్యం చేయడం కొరకు కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 కోడ్లు గా మార్చి కార్మిక సంఘాల అణచివేతకు ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కార్మికులకు సెలవులు ఉండాలి. పని చేస్తున్న దగ్గర సౌకర్యాలు ఉండాలి. ప్రమాదం




కార్మిక ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు




మాట్లాడుతున్న వక్తలు

చరగకుండా పని ముట్లు ఇవ్వాలి. ఇవన్నీ ఇవ్వకుండా పెట్టుబడి దారులకు మేలు చేయడం కొరకు కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చడం కొరకు కార్మికుల శ్రమను, వాళ్ళ బతులకు కూడా తాకట్టు పెట్టడం ఈ ప్రభుత్వాల విధానం. పెట్టుబడి దారులు రూపం మార్చుకొని కార్మికులను దోచుకోవడం జరుగుతుంది. పేదాలు ధనికుల మధ్య చాలా తేడా పెరిగింది. అదానీ అంబానీల సంపాదన మీద పన్ను వసూలు చెయ్యకుండా రాయితీలు ఇస్తున్నారు. అవసరం ఐతే వేల కోట్ల రూపాయల పన్నులను రద్దు చేస్తున్నారు. మన ఉమ్మడి పాలమూరు జిల్లా వలస కార్మికులు అధికం ముంబై, హైదరాబాద్, డిల్లీ,బెంగుళూరు నగరాలలో భావనలు కట్టడం, ఆటో కార్మికులు ఇతర రంగాలలో చాలిచాలని వేతనాలకు పని చేస్తున్నారు. కార్మికులు వలసల వలన వాళ్ళ పిల్లల చదువులు, వాళ్ళ బతుకులు రోడ్డుపాలు కావడం చూస్తానే ఉన్నాం. బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చదువులో కూడా మతాన్ని జొప్పించి విద్యార్థుల మెదళ్లను నూతన ఆలోచనలకు బదులు మతోన్మాద, ఉన్మాదపు ఆలోచన చేసేటట్లు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. అందుకని కార్మికుల హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాలు 26,000 వేలు అమలుకై, సకాలంలో జీతాలు ఇవ్వడం కొరకు సమస్యల పరిష్కారం కొరకు కార్మికులు అందరూ ఐక్యం కావాలని, కార్మిక సంఘాల పోరాటాలు తీవ్రతరం కావాలని అప్పుడే రాష్ట్రంలో దేశంలో మార్పు వస్తుందని అందుకోసం టియుసిఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.రాము, డివిజన్ కార్యదర్శి కాశినాథ్, జిల్లా నాయకులు కాళేశ్వర్,యాదగిరి,రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి,రామకృష్ణ, కె.కృష్ణ, నరసింహ,కేంచే నారాయణ,సాయి,ప్రశాంత్, కొండ నర్సింహులు, ప్రతాప్, శారద,సౌజన్య, బాలకృష్ణ,చెన్నారెడ్డి, నారాయణ, వెంకట్ రెడ్డి, బోయిన్‌పల్లి రాము, ఎదురింటి నరసింహ,చెన్నప్ప, రాజు, తిబి భుట్టో, హాజీ, శివాజీ తదితర నేతలతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ఎఎస్పై ఆంజనేయులు

**నారాయణ పేట జూన్, 15 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గౌతమ్ ఆదేశాల మేరకు వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎఎస్పై ఆంజనేయులు తెలిపారు. ఆదివారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిళీ। ఆంజనేయులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండాపాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పకుండా ఉపయోగించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు



అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

నడపరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా వెళ్లాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని తెలిపారు. యువకులు డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి అలవాటు వల్ల అవి వ్యసనంగా మారే అవకాశం ఉంటుందని, కావున వాటిని ఆదిలోనే తుంచి వేయాలని తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ, కార్యవర్గ సభ్యులు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 15 ప్రభాతవార్త ;** భారతీయ జనతా పార్టీ నారాయణపేట పట్టణ నూతన కమిటి 11 మంది సభ్యులు 40 మంది కార్యవర్గ సభ్యులను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘురామయ్యగౌడ్, లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ సమక్షంలో పేర్లు ప్రకటిస్తూ ప్రధాన కార్యదర్శులుగా వద్దె దత్తు, నక్క సత్య నారాయణ ఉపాధ్యక్షులుగా పరిగి శ్రీనివాసరెడ్డి, సిద్ది విశాలాక్షి వెంకట్ రాములు, హనుమంతరావు చామకూర, చలపతి యాదవ్‌లను, కార్యదర్శులుగా బాబు మేస్త్రి, జయశ్రీ, విజయనవలె, మొగులప్ప యాదవ్, కె. రాఘవేంద్ర పళ్ళ మరియు కోశాధికారిగా కల్పన రఘు రామయ్య గౌడ్‌లను ముఖ్య కమిటీ సభ్యులుగా కార్యవర్గ సభ్యులుగా ఉమాకాంత్, మాలే మల్లేష్, పోలమొల్ల అంజి, నీలి రవి, కురువ శీను, భీమ్ రాజ్, ఉషన్న యాదవ్,అన్వేష్, ఆకుల సత్యనారాయణ, సతీష్‌సింగర్ బేస్, రాట్నం శీను, చంద్రశేఖర్ పళ్ళ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ప్రకటించబడిన కమిటీ సభ్యులను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్ మాట్లా డుతూ



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

రాబోవు మున్సిపల్ ఎలక్షన్లలో పేట మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకుగాను సభ్యులందరూ తమ తమ వార్డులలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు వెళ్లేలా పాటుపడాలని సూచించారు. లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు.

## ఘనంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మక్తల్ టౌన్, జూన్15 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ కేంద్రంలో పడమటి అంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయురారోగ్యాతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో క్షేత్రస్థాయి నుంచి నిబద్ధతతో అడుగులు వేస్తూ కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి ఎదిగారని కొనియాడారు భారత ప్రధాని నరేంద్ర మోది గారు నిర్దేశించిన లక్ష్యాలు అందుకునేందుకు బొగ్గు గనుల శాఖ ఎంతో కీలకమని ఆ శాఖకు ఎంతో వన్నె తెచ్చి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో వెనుకబడిన బిజెపి పార్టీని 8 ఎమ్మెల్యే స్థానాలను 8 ఎంపీ స్థానాలను మూడు ఎమ్మెల్సీలను కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో గెలుచుకున్నామని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని రోజురోజుకు దిగజారే రాజకీయం చేస్తుందని బిజెపి



నాయకులు దృష్టిలో ఉంచుకొని రాబోయే స్థానిక సంస్థల గత ఎన్నికల్లో మక్తల్ నియోజకవర్గంలో ఊరూరా బిజెపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కల్లూరి నాగప్ప, మున్సిపల్ చైర్ పర్సన్‌పావని, మల్లికార్జున్ ,బిజెపి కృష్ణ మండల మాజీ అధ్యక్షులు జగ్గలి హుస్సేనప్ప, జి.శ్రీనివాస్, మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మక్తల్ బిజెపి నాయకులు కురువ లింగం, విద్యాసాగర్, శివరామ్, మాజీ ఎంపిటిసి తిమ్మప్ప, మహేష్ సాగర్ పీకే.నరసింహ,రాజాగౌడ్, సురేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ఉప్పునుంతల, జూన్ 15 ప్రభాతవార్త:** భూభారతి చట్టం 2025 అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా నేడు మండలంలో జరుగు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రమీల కోరారు. నేడు సోమవారం మండలంలోని లక్ష్మాపూర్, పిరట్వాన్ పల్లి గ్రామాల్లో జరిగే సదస్సులకు సకాలంలో రైతులు, ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల ద్వారా విన్నవించుకోవాలని తహసీల్దార్ ప్రమీల సూచించారు.

## రైతు వేదికలలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్



మండల వ్యవసాయ అధికారి రవికుమార్

**ఇటిక్యాల, జూన్ 15 ప్రభాత వార్త:** మండల పరిధిలోని రైతు వేదికలలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ముఖ్య మంత్రి ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులతో రైతు నేస్తంకార్యక్రమం ద్వారా ముఖానికి ఉంటుందని రైతులు రైతు వేదికలలో పాల్గొని సందేహం వినాలని ఆయన రైతులను కోరారు. అలాగే ఇప్పటివరకు పుట్టాన్‌దొడ్డి రైతు వేదికలో మాత్రమే వీడియో కాన్ఫరెన్స్‌కు అవకాశం ఉండగా మండలంలోనిచాగాపురం,ఇటిక్యాల, ధర్మవరం,వేముల గ్రామాల రైతు వేదికలకుకూడా ప్రభుత్వంవ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వీడియోకాన్ఫరెన్స్ యూనిట్లు మంజూరుఅయినట్లుఆయన తెలిపారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదినోత్సవం



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**వెల్దండ, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల, కార్యకర్తలతో కలిసి ఆదివారం కేక్ కట్ చేసి మట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ సామాజిక అభివృద్ధే రాష్ట్ర పురోగతికి నాందిగా దళిత జాతికి వన్నె తెచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపు పునాదులను పీపుల్స్ మార్చ్‌తో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన అందించిన ఘనత భట్టి విక్రమార్కకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. నమ్మిన సిద్ధాంతం, ఆశయాలు, ప్రజాసేవ ఆయన వ్యక్తిత్వం కాంగ్రెస్ పార్టీ జెండాలగే కనిపిస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్,పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎర్ర శ్రీను,మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్,తదితరులు ఉన్నారు.



**భూత్పూర్,జూన్ 15,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఆదివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ఆర్థికమంత్రిగా,ఉపముఖ్యమంత్రిగా మల్లు భట్టివిక్రమార్క తన చాతురతతో చక్కదిద్దుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప, బాలవర్ధన్‌రెడ్డి,సంజీవరెడ్డి,మంగలి వెంకటనారయణ,బజారు పరుశురాం,గడ్డం శ్రీనివాసులు ,మునిస్వామి,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంస పత్రాలు ప్రదానం



విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూన్ 15 ప్రభాతవార్త:** పుట్టిన ఊరుకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కరాటే మాస్టర్ నీరటి కుమార్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన 52 మంది విద్యార్థులకు బెల్టులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు బెల్టులు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం ఉందన్నారు.మాస్టర్ కుమార్ తన సొంత ఖర్చులతో పురిటి గడ్డ ఋణం తీర్చుకునే దిశగా ఉచితంగా కరాటే నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రాములు, మార్షల్ ఆర్ట్స్ కరాటే గౌరవ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జోగయ్య, గండికోట రాజు,గ్రామస్తులు ఆంజనేయులు, కర్ణాకర్ రావు,రాజుచారి,కృష్ణ,అశోక్,మల్లేష్, శ్రీనువిద్యార్థులు ఉన్నారు.

## మక్తల్‌లో ఉచిత వినికిడి పరీక్ష క్యాంప్ ప్రారంభం

**మక్తల్ టౌన్, జూన్15 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక శ్రీవెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ఎల్లమ్మ కుంట రోడ్‌లో మక్తల్ పరిసర గ్రామాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక,పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి సహకారంతో డా. అనిత ఆధ్వర్యంలో చెవులువినపడని, మాటలురాని వారికి ఒక రోజు ఉచిత వినికిడి, మాటలురాని వారికి పరీక్షలు నిర్వహించబడును. ఉచిత వినికిడి పరీక్ష క్యాంపును మంత్రి సోదరుడు మాజీఉపసర్పంచ్ వాకిటి శేషగిరి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీనాయకులు కట్టా సురేష్ గుప్తా ,డైరెక్టర్ శ్రీనివాసులు, కావలి రాజేందర్,డా.రమేష్,డా.పార్వతి పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు గ్రహీత మద్దాలికి ఘన సన్మానం


గద్దర్ అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు

**వనపర్తి, జూన్ 15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వాసి, సీనియర్ జర్నలిస్టు మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలి సినిమాకు గాను తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రధానం చేయటంతో వనపర్తిలో ఆయనకు అఖిలపక్ష ఐక్య వేదిక ఆదివారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో పౌర సన్మానం నిర్వహించింది. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు గ్రామీణ ప్రాంతాల్లో విద్య వ్యాప్తి కోసం సినిమా నిర్మించారు. ప్రతిష్ఠాత్మకమైన గద్దర్ అవార్డును శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. వనపర్తి జిల్లా వాసికి తొలిసారి ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలకు సంబంధించిన విద్య బోధనపై మద్దాలి వెంకటేశ్వరరావు సామాజిక బాధ్యతతో చదువుకోవాలి పేరుతో సినిమాను నిర్మించారు. ఈ సినిమా ఆర్థికంగా విజయం సాధించదని తెలిసినప్పటికీ సామాజిక దృక్పథంతో వెంకటేశ్వరరావు ఈ సినిమా ను నిర్మించారని పలువురు వివరించారు. సినీ నిర్మాతగా ఈ అవార్డు వెంకటేశ్వరరావుకు దక్కటం పట్ల జిల్లా వాసులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, నాగరాజు తో పాటు బక్షి శ్రీధర్ రావ్ ఆధ్వర్యంలో విలేకరులు భాను, చంద్రశేఖర్, శ్రీకాంత్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుంది

● సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయరాములు

**వనపర్తి రూరల్, జూన్15, ప్రభాతవార్త:** దేశంలో కష్టజీవుల శ్రమదోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని జిల్లా కార్యదర్శి కె.విజయరాములు అన్నారు.ఆదివారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో పట్టణ మహాసభ గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో సిపిఐ పాత్రలేని పోరాటం లేదని,దేశంలో సిపిఐ ఆవిర్భవించిన వందేళ్ళలో దేశ స్వాతంత్రం కోసం, తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం సిపిఐ పోరాడి విజయం సాధించిందని తెలిపారు. కష్టజీవుల పక్షాన చట్టసభల్లో, బయట పోరాటాలు సాగించి అనేక చట్టాలను సాధించిందని, సిపిఐ పోరాటాలతోనే భూసంస్కరణ, పేదలకు ఇండ్లు, పింఛన్లు వంటి పథకాలు వచ్చాయని, దేశంలో కష్టజీవుల శ్రమ దోపిడి ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో పాలకులు ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలని, జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పోరాడితేనే పార్టీ విస్తృతం అవుతుందని అందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, ప్రతినిధులు చిన్న కురుమయ్య, పృథ్వినాదం, జయమ్మ, శిరీష, శ్రీదేవి, వెంకటమ్మ, ఎత్తం మహేష్, శాంతయ్య, విష్ణు, చందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సిపిఐ పట్టణ కార్యదర్శిగా రమేష్ ఎన్నిక


వనపర్తి సిపిఐ పట్టణ కార్యదర్శిగా జె రమేష్ (ఫైల్)

**వనపర్తి, జూన్ 15 ప్రభాతవార్త :** వనపర్తి సిపిఐ పట్టణ కార్యదర్శిగా జె.రమేష్ ఎన్నికయ్యారు. వనపర్తి సిపిఐ కార్యాలయంలో వనపర్తి టౌన్ మహాసభలో రమేష్ ను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా ఎన్నిక కావడం ఇది రెండవసారి. సహాయ కార్యదర్శిగా గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. 9 మంది సభ్యులతో పట్టణ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. పట్టణ కమిటీ సభ్యులుగా ఎర్రకురుమన్న, చిన్న కుర్మయ్య,శివ, పృథ్వినాదం, జయమ్మ, ఎత్తం మహేష్, నరేష్‌లను ఎన్నుకున్నారు.

## జాగృతి కళాశాల విద్యార్థిని ప్రభంజనం

● విద్యార్థిని అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్


నీట్‌లో ఉత్తీర్ణత సాధించిన వైష్ణవి (ఫైల్)

**వనపర్తి, జూన్ 15 ప్రభాతవార్త :** దశాబ్ద కాలంగా ఎంతగానో చదువుకు నిలయంగా ఉన్న వనపర్తి జిల్లాలో జాగృతి కళాశాలకు ఒక అరుదైన ఘనత సాధిస్తున్న తరుణంలో మరల నీట్‌లోజాగృతి కళాశాల విద్యార్థిని మెరిసింది. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో 720 గాను వైష్ణవి (509) మార్కులు సాధించింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్‌కుమార్ అభినందించారు. అనంతరం కళాశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని ఉన్నత చదువు ల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్


జన్మదిన వేడుకలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఇతర నాయకులు

**భూత్పూర్,జూన్ 15,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగూరు వెంకటయ్య యాదవ్ మనువడు వంగూర్ ప్రశాంత్ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు భూత్పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరై చిన్నారి ప్రశాంత్‌ను ఆశీర్వదించి బాలుడి తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, తూముశ్రీనివాస్‌రెడ్డి, తాటిపర్తిగ్రామమాజీ సర్పంచిఎండి ఫసియోద్దీన్ పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు


తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 15 ప్రభాతవార్త :** తిరుమల శ్రీవారిని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి, భర్త డా. విశ్వజిత్‌రెడ్డి తో కలిసి ఆదివారం స్వామివారి దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలా సుఖసంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని మనసారా ప్రార్థించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి, విద్యార్థులు విద్యలో రాణించాలి, వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలి, మహిళలకు ఆత్మస్థైర్యం కలగాలి అన్న సంకల్పాన్ని వ్యక్తపరిచారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలని, సమాజంలో సోదరభావం చిగురించాలని మనసారా కోరుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లేందుకు శ్రీవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# ఆటకెక్కిన బీసీ రిజర్వేషన్లు

◆ అసెంబ్లీలో ఆమోదం.. చేతులు దులుపుకున్న ప్రభుత్వం
◆ స్థానిక ఎన్నికలకు సమరం
◆ రిజర్వేషన్లు తేల్చి ఎన్నికలు నిర్వహించాలి
◆ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్




బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ (ఫైల్)

**వనపర్తి, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీలకు విద్య. ఉద్యోగ ఉపాధి. రాజకీయ రంగాలలో 42 రిజర్వేషన్ అమలు చేసి తీరుతామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన బీసీలను మరోసారి మోసం చేయడానికి కుట్ర చేస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆగ మేఘాల మీద బీసీ రిజర్వేషన్లను ప్రవేశపెట్టినట్లు హంగామా సృష్టించి ఢిల్లీలో సంబరాలు చేసు కున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు ఈ రాష్ట్ర బీసీ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల రిజర్వే షన్ల పైన ఈ ప్రభుత్వం స్పష్టత ఇచ్చి రిజర్వేషన్ల అంశం తేల్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి ఆదర్శంగా బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదించినట్లు ఢిల్లీలో గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం బీసీ బిల్లు ఎక్కడుందని ఈ విషయంపై స్పష్టంగా ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి చేతులు దులుపుకున్నదని రాజ్యాంగ పరమైన రిజర్వేషన్ కల్పించాలని అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపైన చిత్తశుద్ధి బయటపడుతుందని అన్నారు. పార్టీలపరంగా బీసీలకు రాజకీయాలలో 42 రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మిగతా పార్టీలు కూడా ఇవ్వాలని ఈ ప్రభుత్వం కోర్రీలు పెట్టడం డిమాండ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాజ్యాంగపరమైన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన సందర్భంగా సూచించారు. ఇప్పటివరకు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు పైన చర్చనీయాంశంగా మారిందని జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఆర్భాటం చేస్తున్న ఈ ప్రభుత్వం రిజర్వేషన్ల ను వెంటనే తేల్చాలని ఆయన కోరారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఈ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును అశాస్త్రీయం పద్ధతిలో కులగణ సర్వేను నిర్వహించిందని అన్నారు. కులగన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీసీ జనాభాను స్పష్టంగా ప్రకటిం చలేదని అందుకే మళ్ళీ మొక్కుబడిగా కులకన సర్వేను నిర్వహిం చిందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కాకపో వడం వల్ల పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయని స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు ఈసారి పాత పద్ధతుల్లోనే రిజర్వేషన్ అమలు చేసే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 56.33 శాతం బీసీలు ఉన్నారని 17.43 శాతం శాతం ఎస్టీ జనాభా ఉన్నట్లు ప్రభుత్వం జరిపిన కులగన సర్వేలో బయటపడిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లను 50 కు కంటే మించరాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు మేరకు ఇవి అమలు కానున్నట్టు తెలుస్తుందని అన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక కమిషన్ ఈ అంశంపై లోతైన అధ్యయనం చేసిందని ప్రభుత్వానికి నివేదిక కూడా పంపిందని ఆయన అన్నారు. ప్రత్యేక కమిషన్ పంపిననివేదికలో రాష్ట్రంలో 12 వేల 848 గ్రామపంచాయతీలు 570 ఎంపీటీసీల స్థానాల వారిగా రిజర్వేషన్లు అమలుకు సంబంధించి ప్రత్యేక కమిషన్ మన సిఫారసులు చేసిందని ఆయన పేర్కొన్నారు.ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లు ఇప్పటికీ అమలు కాకపోవడం వల్ల 2019 నాటి రిజర్వేషన్లే అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బీసీల పట్ల ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని కేవలం రాజకీయ లబ్ధి కోసం బీసీలను పావులాగా వాడుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకాలం బీసీలు అత్యధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయ రంగాల్లో విద్యాఉద్యోగ రంగాలలో వెనుక బడి పోయారని మళ్ళీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో మోసానికి గురి అయ్యేఅవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తంచేశారు. స్థానికసంస్థల ఎన్నికల్లో వెంటనే రిజర్వేషన్లను 42పెంచుతూ ఎన్నికలునిర్వహించాలనిఆయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన లట్టుపల్లి మండల జేఏసీ కమిటీ


ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న లట్టుపల్లి జేఏసీ కమిటీ సభ్యులు

**బిజినేపల్లి, జూన్15 ప్రభాతవార్త:** లట్టుపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ లట్టుపల్లి మండల జేఏసీ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డిని కలిశారు. గిరిజన ప్రాంతంగా ఉన్న తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ లట్టుపల్లి పరిసర ఏడు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ప్రభుత్వం చేపట్టబోయే నూతన మండలాల ఏర్పాటులో లట్టుపల్లి గ్రామాన్ని ఎట్టి పరిస్థితుల్లో మండల కేంద్రంగా ప్రకటించాలని మూకుమ్మడిగా జేఏసీ కమిటీ సభ్యులు, అఖిలపక్ష పార్టీల సభ్యులు, ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు గ్రామస్తులు ముక్తకంఠంతో కోరారు. బిజినేపల్లి మండలానికి సుదూర అటవీ ప్రాంతంలో గిరిజన సాంప్రదాయాలకు ఆనవాలుగా విరాజిల్లుతున్నటువంటి లట్టుపల్లి గ్రామాన్ని ఇప్పటికే 7 గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందన్నారు. తిరిగి గ్రామాన్ని మండలంగా గుర్తించినట్లయితే ఉమ్మడి జిల్లాలోని ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం లేకపోలేదు అన్నారు. నాగర్‌కర్నూల్ వనపర్తి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రాలకు మధ్య ప్రాంతంలో ఉన్న లట్టుపల్లిని మండల కేంద్రంగా చేయడం వల్ల భౌగోళికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు అడుగులు వేసి అవకాశం లేకపోలేదని కోరారు. లట్టుపల్లి గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మరేపల్లి చంద్ర గౌడ్, గడ్డం రామచంద్రయ్య మండల సాధన చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇగురబాధ శ్రీనివాసులు, మాజీ సర్పంచులు జంగం వెంకటయ్య, గోవిందు నాయక్, కృష్ణ నాయక్, భారతి, చందులాల్, శంకర్ నాయక్, పాండు నాయక్, వంశీ నాయక్, అంజినాయక్, గ్రామస్తులు గుమ్మ కొండ భూషయ్య, వెంకటస్వామి, వెంకటరెడ్డి, గడికోపుల చేతన్, గంగాధర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సెరుపల్లి శ్రీనివాస్ యాదవ్, రాజేంద్ర గౌడ్, జియాజి కృష్ణ, శ్రీనివాసులు, నాగయ్య, కమతం సుధాకర్ రెడ్డి, సాయిరెడ్డి, హుస్సేన్, సమ్మిరెడ్డి వెంకటరెడ్డి ప్రవీణ్ రెడ్డి, శేఖర్‌రెడ్డి,గంటనాగేందర్,టీలేటీ ప్రవీణ్‌రెడ్డి, మల్లేష్, చంద్రశేఖర్, ముదం శివయ్య, గట్టుకది బానుప్రకాష్, బీసం శ్రీశైలం, అనేమోని లక్ష్మయ్య, సాదిక్, వంశీ రెడ్డి, వంశీ, చేత్రు రాజు, పుల్య, ఎం.రాంచందర్,ఎం.తిరుపతయ్య, మన్యంరెడ్డి, అచ్చుతారెడ్డి, జాంగిర్, ఉపేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్ సేవ్య, ఎలుగు చంద్రశేఖర్, ఎం.తర్య మాన్య,అమర్‌నాయక్, రాంచందర్ నాయక్, వందనం రాములు, అరుణ్ కుమార్, గుమడవేల్లి సతీష్, జంగయ్య గౌడ్, హన్మంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో తెలంగాణలో జనసేన పార్టీదే ముఖ్య పాత్ర

జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీనియర్ నాయకులు వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు


సభ్యత్వ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు

**వనపర్తి, జూన్15 ప్రభాతవార్త:** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు, వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ముకుంద నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఇంఛార్జి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య నాయకుల సూచనలతో గతంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టి జిల్లాలోని వాలంటీర్స్ నాయకులకి, మండల అధ్యక్షులకు వారి పరిధిలోని సభ్యుల ఐడీ కార్డులను అందించటం జరిగిందని త్వరలో వచ్చే వారాల్లో వారి సమక్షంలోనే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో క్రియాశీలక సమావేశాలు చేపట్టి సభ్యత్వ కార్డులు అందిస్తామని తెలిపారు. ప్రజల కష్టాలు, సమస్యలపై జనసేన ఎల్లప్పుడూ పోరాడుతుందని జన సైనికులు ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీచేసే విధంగా బలోపేతం చేయడానికి ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు సేవ చేయాలన్న జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తపనను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ముకుంద నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 శాతం విన్నింగ్ స్ట్రైక్ రేట్ తో గెలిచిన పార్టీ జనసేన పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే పట్టు కొమ్మలని, వనపర్తి జిల్లా వ్యాప్తంగా త్వరలో జరిగే సభ్యత్వ నమోదులో అధికస్థాయిలో జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. సభ్యత్వ నమోదులో వనపర్తి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపుతామని ఆకాంక్షించారు. జనసేన పార్టీ కార్యకర్తలకు రూ. 5 లక్షల ప్రమాదబీమా సౌకర్యం, 50 వేల మెడికల్ ఇన్సూరెన్స్ కల్పించడం పవన్ కళ్యాణ్ దాతృత్వానికి నిదర్శనం అని కొనియాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కూడా పోటీ చేసేందుకు సన్నాహకాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు, వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు, వనపర్తి మండల అధ్యక్షులు ఉత్తేజ్, పట్టణ అధ్యక్షులు సురేష్ యాదవ్, ఘనపూర్ మండల అధ్యక్షులు గోపాల్, సోషల్ మీడియా కన్వీనర్ ఆర్. క్రిష్ణ, కొత్తకోట నాయకులు రాములు సాగర్, శ్యామ్, పెబ్బేరు మండల కార్యదర్శి రవి కుమార్, మద్దిలేటి, శ్రీను గౌడ్, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ విస్తరణ అధికారి కతలయ్య


రైతువేదిక భవనం

**నర్వ, జూన్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతు నేస్తం కార్యక్రమాన్ని గ్రామంలోని రైతు వేదికల వద్ద ప్రతి మంగళవారం నిర్వహించడం జరుగుతుందని రాయికోడ్ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి కతలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నాము మూడు గంటలకు రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామంలోని రైతులు, అన్నదాతలు విధిగా ప్రోగ్రాంకు హాజరై సాగులో మెలకువలు తెలుసుకోవాలని సూచించారు. రైతు వేదికలో ప్రతి మంగళవారం దృశ్య, శ్రవణ పరికరాలు ఏర్పాటు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడే రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యవసాయ,అనుబంధ శాఖల కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి


**నారాయణపేట ప్రతినిధి, జూన్ 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో ఆదివారంపలు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పర్యటించారు. నారాయణపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సీనియర్ కార్యకర్త రామకృష్ణ తల్లి ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి తదుపరి ధన్వాడ మండలం చర్లపల్లి గ్రామంలో సీనియర్ కార్యకర్త కరుణాకర్‌రెడ్డి ఇటీవల విద్యుత్ షాక్‌తోమృతి చెందినందున వారి కుటుంబాన్ని పరామర్శించి, కోయిలకొండ మండలం నల్లవల్లి గ్రామంలో పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షులు హనుమంతు యాదవ్ తల్లి ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి, దామరగిద్ద మండలం గడిమున్కన్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త సాయిబన్న ప్రమాదవశాత్తు మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు


**నారాయణపేట టౌన్, జూన్ 15 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణం వైదిక ఉన్నత పాఠశాల 1990,1991 పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని పట్టణంలోని శాసన్‌పల్లి రోడ్డు లక్ష్మి బకెట్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అంతకుముందు స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు,తోటి విద్యార్థులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుగ్గప్ప, బాల్ రెడ్డి, ఉమాశంకర్, బి. వెంకటరాములు, దేవేందర్, నర్సింగరావు, గంగాధర్, సరోజనమ్మ,సుజాత పూర్వవిద్యార్థులు విజయసాగర్, రఘురామయ్య గౌడ్,ప్రభాకర్, నాగార్జునరెడ్డి, ఉదయ భాస్కర్,లక్ష్మికాంత్, సతీష్ గౌడ్,బండిరాజేశ్వరి,ముక్తాదేవి,విజయలక్ష్మి,తేజస్విని పాల్గొన్నారు.

## జింకల బెడద నుండి రైతులకు విముక్తి కల్పించండి


పంట పొలాల్లో జింకలు గుంపులు గుంపులుగా వెళ్తున్న దృశ్యం

**నారాయణ పేట టౌన్, జూన్ 15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం తిప్పరస్ పల్లి, ఓబులాపురం, పగిడిమారి గ్రామ పరిసర ప్రాంతాల్లో జింకల బేడల ఎక్కువైనదని జింకలమంద నుండి పంటలు కాపాడాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్రనాయకులు వెంకోబ,జిల్లా నాయకులు పటేల్ రంగా రెడ్డి, మహిపాల్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవర్షాలు ముందుగా వచ్చిన కారణంగా రైతులు రోహిణి, మృగశిర కార్తె లో విత్తనాలను సాగు చేసుకున్నారన్నారు.ఈ సారి సమయానికి విత్తనాలు విట్టుకున్నామని రైతులు ఆనందోత్సవంతో ఉన్నారు. జింకల మందలు రాత్రి పగలు పొలాల్లో తిరుగుతుండడంతో మొక్కలన్నీ విరిగిపోవడంతో పంటలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు రెండుసార్లు వేసే పరిస్థితి ఏర్పడిందనారు. జింకల బేడలవిషయాన్ని ప్రభుత్వానికి విన్నవించిన సమస్యను పరిష్కరించడంలో ఫారెస్ట్ అధికారులు విఫలమవుతున్నారు. రైతులకు అపారమైన నష్టం జరుగుతున్నదన్నారు. జింకలను ఏ విధంగా నివారించాలి సలహా సూచనలు ఇవ్వాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. రైతులు కష్టపడి భూమిని సాగు చేసుకుని పంట పండించడానికి ఆర్థికంగా అప్పులు తెచ్చుకొని కృంగిపోతున్నారన్నారు. ఈ ప్రాంతంలోని గ్రామాల్లో ఏ రైతును అడిగిన ఇదే బాధనుచెప్పుకుంటారన్నారు.జింకలకు ఎలాంటి ఆహారం దొరకడం లేదు కాబట్టి పంటలపై పడుతున్నవి ఇదే విధంగా సాగితే రైతు పొలాలు విడుచుకునే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.జింకల బేడదను కారణంగా పంటలు నష్టపోకుండా చూడాలన్నారు.

## ఉపముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



**కృష్ణ, జూన్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ హైదరాబాదులోని ప్రజా భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం శాలువాతో సత్కరించారు.

## నీట్‌లో మెరిసిన నారాయణపేట విద్యార్థులు

**నారాయణ పేట,జూన్ 15 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలోని ఓల్డ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వచ్చిన నీట్ ఫలితాలలో నారాయణపేట పట్టణానికి చెందిన మొహమ్మద్ ఫయాజ్ రంగ్రేజ్ కూతురు సకీన ఫాతిమా కి 574 మార్కులకు గానుఆల్ఇండియా 4533 ర్యాంకు మరియు మొహమ్మద్ తాజుద్దీన్ చాంద్ కుమారుడు మొహమ్మద్ హాజీ మియా చాంద్‌కి 418 మార్కులకు 175000 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినందుకు ముందు ముందు ఇంకా మంచి విజయాలను సాధించాలని మాజీశాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్‌రెడ్డి వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.


విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

